క్లుప్తంగా

బాసర ఐఐటీకి విద్యార్థి ఎంపిక


శివకృష్ణ

మహదేవపూర్: మండల కేంద్రానికి చెందిన జాడి శివకృష్ణ బాసర ఐఐటీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సతీష్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. మెరిట్ అధారంగా కాటారం సబ్ డివిజన్ పరిధిలో సీటు సాధించిన ఏకైక విద్యార్థి శివకృష్ణ అని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

కైలాస రథం బహూకరణ

మొగుళ్లపల్లి: మండలంలోని ఇస్సిపేటకు చెందిన మేడిద ఆదిరెడ్డి తన తండ్రి గట్టయ్య జ్ఞాపకార్థం తన సొంత ఖర్చులతో కైలాస రథాన్ని చేయించారు. ఈ రథంతో పాటు సంబంధిత కాగితాలను సోమవారం సర్పంచ్ కొడారి సునీత రమేష్ యాదవ్‌కు అందజేశారు. సర్పంచ్, గ్రామస్తులు ఆదిరెడ్డిని అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి రూరల్: 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల పనుల కారణంగా పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని భూపాలపల్లి ఏఈ విశ్వాస్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంజూర్‌నగర్, కుందూరుపల్లి, జవహర్ నగర్, బీసీ కాలని, వెంగళరావు వెంచర్, మైసమ్మ గుడి ప్రాంతంచ పుల్లురామయ్యపల్లి గ్రామాల్లో మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

కాటారం : కాటారం 132 కేవీ సబ్‌స్టేషన్, వల్లెంకుంట, తాడిచెర్ల 33 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా మంగళవారం కాటారం, కొయ్యూర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ నాగరాజు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఏడీఈ కోరారు.

టై, బెల్టుల పంపిణీ

భూపాలపల్లి రూరల్: మండలంలోని కొంపెల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం వరంగల్‌కు చెందిన క్రిడాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్టులతో పాటు, షూస్, స్కూల్ బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు. క్రిడాయి సంస్థ ప్రతినిధి సత్యనారాయణరెడ్డి, నాయుడు, పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

చిట్యాల: మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామయ్య సోమవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

భూపాలపల్లి రూరల్ : మంజూర్‌నగర్‌లోని ఇల్లందు క్లబ్ హౌజ్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.

ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ కేసు

చిట్యాల: కులం పేరుతో దుర్భాషలాడుతూ ఇంటికొచ్చి భయభ్రాంతులకు గురి చేసి కొట్టిన ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎండీ. షాఖాన్ సోమవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బావుసింగ్‌పల్లికి చెందిన అజ్మీరా జవహర్‌లాల్ డబ్బులు ఇవ్వడం లేదనే నెపంతో వెంచరామి గ్రామానికి చెందిన కాసు సురేష్, కాసు శిరీష జవహర్‌లాల్ ఇంటికి వెళ్లి కులంపేరుతో తిడుతూ వారిని కొట్టారని తెలిపారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

గణపురం : మండలంలోని బుర్రకాయలగూడెం గ్రామపంచాయతీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ప్రత్యక్షసాక్షుల కథనం ప్రకారం.. భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన పాన్నాల రాజేందర్, మమత దంపతులు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ సమయంలో అటుగా వెళ్తున్న టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ప్రమాదాన్ని గమనించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

చెక్కు అందజేత

మల్హర్: మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన పాతుపల్లి చంద్రయ్యకు రూ.13,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరైంది. ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోమవారం ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు లబ్ధిదారుడికి అందజేశారు. వారి వెంట జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి, సర్పంచ్ జగన్‌నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఎంపీటీసీ స్వప్న రఘు, రమేష్, రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూమికి పట్టాలు ఇప్పించాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన సర్పంచ్, రైతులు


కాటారం : కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్, రైతులు

కాటారం: మండలంలోని ధన్వాడ శివారులో శంకరాంపల్లి రైతులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూమికి పట్టాలు ఇప్పించాలని సర్పంచ్ అంగజాల అశోక్, రైతులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. శంకరాంపల్లికి చెందిన పలువురు రైతులు గత కొంత కాలంగా గ్రామ శివారులోని సర్వేనంబర్ 189లో 196 ఎకరాలు, 279 సర్వే నంబర్‌లో 342 ఎకరాలు, 222 నుంచి 245 సర్వే నంబర్‌లో సుమారుగా 30 ఎకరాలు సాగు చేసుకుంటున్నట్లు వినతిలో పేర్కొన్నారు. పలు కారణాలతో ఇట్టి సర్వేనంబర్లను పార్ట్ బీలో ఉంచడంతో రైతుబంధు, రైతు బీమా కోల్పోవడంతో పాటు పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కలెక్టర్‌కు వివరించారు. సుమారు 200 మంది రైతులు ప్రభుత్వం ద్వారా అందే పథకాలను కోల్పోవాల్సి వస్తుందని విన్నవించారు. మోకాపై సర్వే చేయించి ధరణిలో నమోదు చేసి పాసపుస్తకాలు ఇప్పించాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.

సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

భూపాలపల్లి రూరల్: సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని కోరుతూ సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ భవేష్‌మిశ్రాకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బంధు, బీమా, ప్రత్యేక ఎస్టీ కమిషన్, గృహలక్ష్మి పథకం ద్వారా రూ.10 లక్షలు అందించాలన్నారు. గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. డిమాండ్లను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందించిన వారిలో సేవాలాల్ సేన మహిళా అధ్యక్షురాలు ధరావత్ శారద, ప్రధాన కార్యదర్శి వా లునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ మధుకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి కీర్తిబాయ్, మల్హర్ మండల అధ్యక్షుడు రవీందర్, మహాముత్తారం మండల, టౌన్ అధ్యక్షులు గోపాల్, బోడ రాంసింగ్, కార్యదర్శి భూక్య రమేష్‌నాయక్ ఉన్నారు.

కేంద్ర పథకాలు ఇంటింటికీ చేరవేయాలి

- తమిళనాడు రాష్ట్రం మైలదుతుర్రై బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సెంథిల్ కుమార్


మహాముత్తారం : పథకాలను వివరిస్తూ..


భూపాలపల్లి రూరల్ : ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

భూపాలపల్లి రూరల్: కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంటింటికి చేరవేయాలని తమిళనాడు రాష్ట్రం మైలదుతుర్రై బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముట్టం సెంథిల్ కు మార్ కార్యకర్తలకు సూచించారు. సోమవారం పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్‌రెడ్డి రాజీవ్‌నగర్ కాలనీ కృష్ణకాలనీ క్వాటర్స్. భూపాలపల్లి మెయిన్ రోడ్, కాసింపల్లి, శక్తి కేంద్రం బూత్ కమిటీల సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమాలకు సెంథిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేకమైన సంక్షేమ పథకాలు తీసుకువచ్చి పేద మధ్యతరగతి వాళ్లకు నిరుపేదలకు బాసటగా నిలిస్తుందన్నారు. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కీర్తిరెడ్డిని గెలిపించే విధంగా నాయకులు, కార్యకర్తలదరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల శ్యామ్, తుమ్మేటి రాంరెడ్డి, కోరే సుధాకర్, శివరాత్రి వేణు ,శ్రీనివాస్ బూర పద్మ, చల్ల అనిల్, తుటి రాజు, బండి వెంకటేష్ , స్వప్న, పుష్ప, సరోజన పాల్గొన్నారు.

మహాముత్తారం: మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నిమ్మగూడెం, రెడ్డిపల్లి, కనుకునూర్, సింగంపల్లి, యత్నారం, బోర్లగూడెం గ్రామాల్లో బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై సోమవారం ఆయా గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు సంపత్‌కుమార్, నాయకులు పూర్ణచందర్, శ్రీకాంత్, హర్ష, ఠాకూర్, మానేటి శేఖర్, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సిరికొండ


మహదేవపూర్ : సూరారంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మొగుళ్లపల్లి : మండలంలోని మేదరమెట్ల, పర్లపల్లి, ఎల్లారెడ్డిపల్లి, అంకుషాపూర్ గ్రామాల్లో సోమవారం మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పర్యటించారు. గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. అంకుషాపూర్ గ్రామస్తులతో ప్రభుత్వ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. చిట్యాల–అంకుషాపూర్ గ్రామాల మధ్య గల చలివాగుపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట సర్పంచ్‌లు చదువు అన్నారెడ్డి, గాలి చంద్రమౌళి, పెంతల రాజేందర్, కొనుకటి అరవింద్ పాల్గొన్నారు.

భూపాలపల్లిరూరల్ : మండలంలోని నేరేడుపల్లిలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఆటకాపురం రామస్వామి, బోయ కొమురయ్య, సింగనవేణి మల్లమ్మ కుటుంబ సభ్యులను సోమవారం రాత్రి మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించారు.

మహదేవపూర్: మండలంలోని సూరారం గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు చల్లా రమేశ్ తండ్రి లచ్చిరెడ్డి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. సోమవారం దశదినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, జెడ్పీటీసీ అరుణ, సీనియర్ నాయకులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


మహాముత్తారం: విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు


టేకుమట్ల: కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మహాముత్తారం : ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు కాచి చల్లార్చిన నీటిని తాగాలని మండల వైద్యాధికారి సందీప్ అన్నారు. జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని యామన్‌పల్లి, పెగడపల్లి, కనుకునూర్ గ్రామాల్లోని విద్యార్థులకు వైద్యపరీక్షలు చేశారు. ఆయా గ్రామాల్లో 106 మంది విద్యార్థులకు వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించారు. అంతకుముందు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. వైద్యాధికారులు సందీప్, మమత, హెల్త్‌అసిస్టెంట్ రవీందర్, ఏఎన్ఎంలు భూలక్ష్మి, మంజుల, సులోచన, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

టేకుమట్ల: స్థానిక కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆశాలత ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, ఎంపీటీసీ గంధం సారయ్య, ఎస్ఓ స్వప్న, పాఠశాల కమిటీ చైర్మన్ మంద రాజయ్య, హెచ్ఎం కృష్ణారెడ్డి, ఏఎన్ఎం భాగ్య, సునీఈత, రజిత, తదితరులు పాల్గొన్నారు.

కాటారం: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో వైద్య సిబ్బంది విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించారు. 289 మందికి రక్త పరీక్షలు జరపగా అందరికి నెగిటివ్ వచ్చినట్లు వైద్యురాలు మౌనిక పేర్కొన్నారు. ఈ నెల 27 వరకు పాఠశాలల్లోని విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులు వైద్యపరీక్షలు చేయించుకోవాలి

టేకుమట్ల(రేగొండ): కార్మికులు స్వచ్ఛందంగా వైద్య పరీక్షలు చేసుకుని వ్యాధి నిర్ధారణ చేసుకుని మందులు వాడాలని డాక్టర్ రాజ్‌కుమార్ అన్నారు. రేగొండలోని గ్రామ పంచాయితీలో కార్మిక శాఖ, సీఎస్‌సీ ఆధ్వర్యంలో సోమవారం సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ ఏడునూతుల నిశీధర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాధిని ముందస్తుగా గుర్తించడంతో దీర్ఘకాలిక వ్యాధులను అదుపులోకి తీసుకురావచ్చన్నారు. 53 రకాల రక్త పరీక్షలతో పాటు, అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్యాన్ని అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో క్యాంప్ కో ఆర్డినేటర్ శశిధర్, ఎల్‌టీ మైథిలీ, రోజారాణి, రేణుక, రాజేష్, తిరుపతి పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీలో మండల వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి ఉచితవైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మోటె ధర్మారావు హాజరయ్యారు. సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిబిరంలో 72 మందికి పరీక్షలు చేసి ఇద్దరి రక్త నమూనాలు తీసి ల్యాబ్ పంపినారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకట్‌స్వామి, సూపర్‌వైజర్ దయామణి, భిక్షపతి , శ్రీలత ఆశాలు పాల్గొన్నారు.

పెళ్లికూతురుకు పుస్తెమట్టెల అందజేత


పెళ్లికూతురుకు పుస్తె మట్టెలు అందజేస్తున్న కరీంనగర్ పాల ఉత్పత్తి కేంద్రం మేనేజర్లు

టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లికి చెందిన బొజ్జపెల్లి రాజయ్య కూతురు రోజా వివాహానికి కరీంనగర్ డెయిరీ పాలఉత్పత్తి కేంద్రం మేనేజర్ అంజిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ మోహన్‌రెడ్డి (గర్మిళ్లపల్లి శాఖ) ఆధ్వర్యంలో పుస్తె మట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ పాలఉత్పత్తి కేంద్రం ఆధ్వర్యంలో గర్మిళ్లపల్లిలో కొనసాగుతున్న పాలసేకరణ కేంద్రంలో భాగస్వాములైన రాజయ్య కూతురు వివాహానికి సంస్థ నుంచి భూపాలపల్లి జిల్లాలోనే తొలిసారిగా పెళ్లికూతురుకు పుస్తె మట్టెలను అందించినట్లు తెలిపారు. సంస్థ లాభాల్లో ఖాతాదారులకు సేవ చేయడం సంతోషకరమన్నారు. ఇక నుంచి భూపాలపల్లి జిల్లాలో కరీంనగర్ పాలఉత్పత్తి కేంద్రం కుటుంబ సభ్యుల్లో జరిగే శుభకార్యాలకు చేయూతనందిస్తామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రవీందర్, రాజేందర్, గర్మిళ్లపల్లి పాల కేంద్రం సెంటర్ ఇన్‌చార్జ్ దాసారపు శ్రీనివాస్, దాసారపు సురేందర్, కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామక్రిష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలి


అక్షరాలు నేర్పిస్తున్న ఎంపీపీ వినోద, ఎంఈఓ

చిట్యాల : అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలను విద్యతో పాటు ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి అన్నారు. మండలంలోని చల్లగరిగ అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ హజరై మాట్లాడుతూ రెండున్నరేళ్ల నుంచి ఐదేళ్ల వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పిస్తే అక్షరాలతో పాటు ఆటపాటలు, క్రమశిక్షణ అలవాటు అవుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలోని 15 మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి ఐదుగురికి అన్నప్రాసన చేయించారు. అనంతరం బడిబాట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ రఘుపతి, ప్రధానోపాధ్యాయులు గోవిందు సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మహేష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయప్రద, టీచర్స్ పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి


దర్శనం కోసం క్యూ కట్టిన భక్తులు

భూపాలపల్లి అర్బన్ : గురుపౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు ప్రత్యేక హోమం నిర్వహించి ప్రారంభించారు. భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్ర పల్లకిసేవ చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి అర్బన్ : జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు జిల్లా ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి రాంకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకురాలు కొరిమి సుగుణ, జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్‌లు మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోతే ఈ నెల 10 నుంచి నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వర్కర్లు రమేష్, భవాని, భానుమతి, సరస్వతిలు పాల్గొన్నారు.

'అర్హులకు దళితబంధు ఇవ్వాలి'

భూపాలపల్లి అర్బన్ : జిల్లాలో అర్హులైన దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని కోరుతూ డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి తహసీల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారుల ఎంపిక చేయాలని, జీఓ నంబర్ 25ను సవరించి గృహలక్ష్మి పథకాన్ని ప్రతి నియోజకవర్గంలోని దళితులకు వర్తింపచేయాలన్నారు. భద్రయ్య, జోసెఫ్, కుమారస్వామి, కాంతారావు, సంధ్య, లావణ్యలు పాల్గొన్నారు.

పెన్షన్ మంజూరు చేయాలి

చిట్యాల : అర్హులైన వికలాంగులకు పెన్షన్ మంజూరు చేయాలని ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగులకు పెన్షన్ మంజూరు కోసం సదరం క్యాంప్‌కు హాజరయ్యేందుకు మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికే పలు మార్లు మీసేవ లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రయత్నించి వెనుదిరిగిన వారు ఎందరో ఉన్నారన్నారు.

విగ్రహావిష్కరణకు తరలిరావాలి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సర్పంచ్ శ్రీపతిబాబు

మహదేవపూర్ : మంథని మున్సిపాలిటీ బొక్కల వాగు వంతెనపై మంగళవారం దొడ్డి కొంరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని సర్పంచ్ శ్రీపతిబాపు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం విగ్రహావిష్కరణ కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, పెద్దపల్లి ఎంపీ బొర్లకుంట వెంకటేశ్ నేత, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని పాల్గొననున్నట్లు తెలిపారు. కాళేశ్వర దేవాలయం చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, గీతబాయి, యూత్ అధ్యక్షుడు అలీంఖాన్, ప్రభాకర్, పాల్గొన్నారు.

వానలు కురవాలని కప్పతల్లి ఆట


చిట్యాల : ఒడితలలో భూలక్ష్మీ అమ్మవార్లకు జలాభిషేకం చేస్తున్న గ్రామస్తులు


భూపాలపల్లి రూరల్ : కప్పతల్లి ఆడుతున్న యువత

చిట్యాల: వర్షాలు కురిసి పంటలు పండాలని మండలంలోని రాంచంద్రాపూర్, ఒడితల గ్రామస్తులు సోమవారం కప్పతల్లి ఆటలు ఆడారు. అలాగే గ్రామాల్లో ఉన్న శ్రీరామలింగేశ్వర స్వామి, భూలక్ష్మీ అమ్మవార్లకు ప్రజలు పాలాభిషేకం, జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భూపాలపల్లిరూరల్: మండలంలోని గొర్లవీడు గ్రామంలోని కొటం వీధిలో యువకులు మహిళలు పెద్దఎత్తున కప్పతల్లి ఆటలు ఆడారు. స్థానిక మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని దయ కలిగి వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పంటనష్టం పరిహారం చెక్కుల పంపిణీ


రైతుకు చెక్కు అందిస్తున్న ఎంపీపీ మల్హల్‌రావు

మల్హర్: మండలంలోని అన్సాన్‌పల్లిలో గత సంవత్సరం అకాల వర్షాలతో మిర్చిపంటలు నష్టపోయిన రైతులకు సర్పంచ్ జగన్‌నాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు పంట నష్టపరిహారం చెక్కులను సోమవారం రైతులకు అందజేశారు. 157 మంది రైతులకు రూ.16,53,75 విలువ గల చెక్కులను అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి, ఎంపీటీసీ స్వప్న రఘు, రైతులు పాల్గొన్నారు.

ఓపెన్ కాస్ట్ మైన్ తనిఖీ



మల్హర్: మల్హర్ మండలం తాడిచర్ల ఓపెన్ కాస్ట్ మైన్‌ను ప్రొఫెసర్, అసోసియట్ ప్రొఫెసర్ ఐటీటీ ఖర్గాపూర్ బసంతకుమార్ ప్రస్తీ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మైన్స్‌లోని వివిధ మైన్ క్లోజర్ ప్లాన్ అక్టివిటీస్‌ను తనిఖీ చేశారు. అలాగే మైన్ ప్లాంటేషన్, బండ్ సెటిలింగ్ పాండ్స్, ఈటిపి, ఎస్ టిపి తదితర విభా గాలను పరిశీలించారు. అనంతరం మానేరు సమీపంలోని ప్లాంటేషన్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెన్‌కో జనరల్ మేనేజర్ మోహన్‌రావు, ఎస్ఈ ఎన్‌వీవీ శ్రీనివాస్, టీసీపీ జెన్‌కో అడిషన్ మేనజర్ జమీల్, ఏఎమ్మార్ వైస్ ప్రసిడెంట్ శ్రీధర్, సీజీఎం చంద్రమౌళి, మైన్ మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ అధికారి సురేష్‌బాబు, సర్వే జీఎం రవీందర్, డీజీఎం సంతోషం, ప్రాజెక్టు ఇంజనీర్ కిషన్, పర్యావరణ అధికారి రాంకుమార్, డీజీఎం హెచ్ఆర్ రవికుమార్‌లు ఉన్నారు.